ఘల్లున ఘల్లున ...నందన నందన ...ఘల్లున ఘల్లున ..నందన నందన ...

అరెరే చంద్రకళ జారెనా కిందికిలా ..అందుకేనేమో ఇలా గుండెలో పొంగే అల

రెప్ప లో ఉన్న కల చేరిన చెంతకిలా ..కనుకే కన్నులలా మెరిసే మిల మిల ..

ఏ కైపు వల నిన్నాపెనలా చిత్రంగ అలా చూస్తుంటే ఎలా

ఓ వెల్లువలా ముంచెత్తావిలా ఆ వరద నన్నే కరిగించేలా

పల్లవి:హమ్మని హుమ్మని ఊరికే ఉత్సాహం లో పొమ్మని పొమ్మని తరిమెయ్ దూరాన్ని

ఝుమ్మని ఝుమ్మని ముసిరే సంతోషం లో పొమ్మని కమ్మని కసిరేయ్ కాలాన్ని

సౌందర్యమా ఒప్పుకో సర్లే అని ...ఎందుకు అన్నానా సంగతి ఏదైనా

సందేహమా వదిలేయ్ చిన్నారిని ..సిగ్గును పొమ్మన్నా సిద్ధపడే ఉన్నా

తడబాటు నిజం బిడియం సహజం ఇష్టానికదో తీయని దాఖలా

నా బేలగుణం నీ పెంకె తనం చూస్తుంది కదా దాస్తావేల ||పల్లవి||

ఎం చెయ్యనే మహాముద్దొచ్చావని ...మక్కువ ముదిరిందా తిక్కగ తరిమిందా

ఎం చెప్పనే తట్టుకోలేనే అని ...ఎందుకు లే నింద ముందుకు రా ముకుంద

గుట్టువొదులుకొని గట్టెక్కమని లాగొచ్చు కదా

నువ్వే నన్నిలా ఆకట్టుకొని చేపట్టమని పని కట్టుకొని ప్రకటించాలా



Contributed By: Bhavana Malladi